**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 26.07.2026** **సమయం:19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. సమిష్టి భాగస్వామ్యం మన సాంస్కృతిక వారసత్వానికి మూలమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. ఆత్మ నిర్భర్ భారత్, మేకిన్ ఇండియా.... ద్వారా రక్షణ రంగంలో కొత్త శకానికి నాంది పలికామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
3. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ జోషి ఈ రోజు తమ శాఖలో ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు.
4. గ్లాస్గో కామన్వెల్త్ క్రీడలలో మన దేశానికి చెందిన రిషికాంత్ సింగ్ చనంబమ్ పురుషుల 60 కిలోగ్రాముల వెయిట్ లిఫ్టింగ్ లో రజత పతకం గెలుచుకున్నారు.

..............................................................

**REV. PM-VB VILLAGE:** భారతీయ సాంస్కృతిక విశిష్టతలో సమష్టి భాగస్వామ్యం ఎల్లప్పుడూ బలానికి మూలంగా నిలిచిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వికసిత్ వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్ 2026 భాగస్వాములతో ఈరోజు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ముఖాముఖిగా మాట్లాడిన సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 400 మందికి పైగా యువ భాగస్వాములు తమ అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ సంభాషణలో, దేశంలోని సమాజాలు పాటలు పాడుతూ కలసి పనిచేసే ఆచారం చాలా కాలంగా ఉందన్న విషయాన్ని మోదీ గుర్తుచేశారు. ఈ అలవాటు ఐక్యతను పెంపొందించడమే కాకుండా, సమష్టి ప్రయత్నాలను మరింత సంతోషకరంగా, ఒత్తిడి లేకుండా

చేసిందని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు అభివృద్ధి ప్రక్రియకు దూరంగా ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తూ, వారిని సాధికారత వైపు నడిపించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన నొక్కిచెప్పారు. **[S/B- నరేంద్ర మోదీ]** ఒంటరి ప్రయాణాల ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, 'మై భారత్' (MY Bharat) చొరవ ద్వారా అనేక మంది భాగస్వాములు మొదట ఒంటరిగానే తమ ప్రయాణాన్ని ప్రారంభించినప్పటికీ, చివరకు ఒకే కుటుంబంగా తిరిగి వచ్చారని ప్రధాని తెలిపారు. ఈ మార్పును ఈ కార్యక్రమం సాధించిన ప్రధాన విజయాలలో ఒకటిగా ఆయన అభివర్ణించారు. స్వతంత్రంగా ప్రయాణించిన యువతుల గురించి ప్రస్తావిస్తూ, వారి భాగస్వామ్యం మన ఆడపిల్లల ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలకు అద్దం పడుతోందని మోదీ అన్నారు. యువజనులు, ముఖ్యంగా ప్రతి ఆడపిల్ల ఆత్మవిశ్వాసం, ఆత్మవిశ్వాస దృఢత్వం నిశ్చయత్వంతో ముందుకు సాగేలా చూడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. **[S/B- నరేంద్ర మోదీ]**

.......NSD

**<u>మన్ కీ బాత్:</u>** దేశ సరిహద్దులను కాపాడుతూ ప్రాణత్యాగం చేసిన ప్రతి అమర జవాన్ లకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన్ కీ బాత్ 136 వ సంచిక ద్వారా ఆయన ఈరోజు దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. నేడు కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వీర సైనికులకు ఘన నివాళులు అర్పించారు. కార్గిల్ యుద్ధం కేవలం సైనిక విజయ మాత్రమే కాదు భారతదేశ ఐక్యత ధైర్యం సంకల్పానికి నిదర్శనమని ఆయన అన్నారు. నేటి యువత ఆ వీరుల త్యాగాలను తెలుసుకొని దేశ సేవ పట్ల అంకితభావాన్ని పెంచుకోవాలని ప్రధానమంత్రి సూచించారు.

**బైట్ 1....**

ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజలు భాగస్వామ్యం ఎంతో అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం,

ప్లాస్టిక్ రహిత భారత్, సామాజిక సేవ వంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీహార్‌లోని సీతామఢిలో ప్లాస్టిక్ వ్యర్థాలను పునర్వినియోగించి ఆకర్షణీయమైన బెంచీలను తయారు చేస్తున్న ప్రక్రియను ప్రధానమంత్రి ప్రస్తావించారు.

**బైట్ 2.....**

ఆత్మ నిర్భర్ భారత్, మేకిన్ ఇండియా.... ద్వారా రక్షణ రంగంలో కొత్త శకానికి నాంది పలికామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రక్షణసామాగ్రి కోసం ఒకప్పుడు విదేశాలపై ఆధారపడిన భారత్, ఇప్పుడు ప్రపంచానికి రక్షణ సామాగ్రిని ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటోందన్నారు. యుద్ధ నౌకలు, క్షిపణులు, రాడార్ వ్యవస్థ పరికరాలు మనదేశంలోనే తయారు అవుతుందన్నారు.

**బైట్ 3.....**

వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తితో స్థానిక కళాకారులను, కార్మికుల నైపుణ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా అద్భుతాలను ఆవిష్కరించవచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలోని పోచంపల్లి చేనేత కార్మికుల ఇక్కత్ కళా నైపుణ్యాన్ని ఆయన ప్రధానంగా ప్రశంసించారు. అలాగే దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఉన్న చేనేత కార్మికుల ప్రతిభను ఆయన కొనియాడారు.

**బైట్ 4.....**

<u>**EDUCATION:**</u> ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో, కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి ఈ రోజు విద్యా శాఖ బాధ్యతలను చేపట్టారు. వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ నూతన, పునరుత్పాదక శక్తి శాఖల మంత్రిత్వ శాఖ బాధ్యతలలో ఉన్న ఆయన, ఇప్పుడు విద్యాశాఖను కూడా చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం, ఆయన విద్యాశాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, ప్రధాని

నరేంద్ర మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిత్వ శాఖ పనితీరు, విధివిధానాలు, కొనసాగుతున్న కార్యక్రమాలపై సమగ్ర అవగాహన పొందటం వారి మొదటి ప్రాధాన్యం అని పేర్కొన్నారు.

.......NSD

**BHUPENDER-PRARAMBH**: కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఈరోజు పార్లమెంట్ హౌస్‌లో ఎన్డీయేకు చెందిన నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ ప్రోగ్రామ్ 'ప్రారంభ్'ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం సందర్భంగా, 'శాఖాపరమైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు' అనే అంశంపై మంత్రి తన ఆలోచనలు, అంతర్దృష్టులను సభ్యులతో పంచుకున్నారు. అర్థవంతమైన చర్చలు, సంప్రదింపుల ద్వారా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, శాసన నిర్మాణ ప్రక్రియలను బలపరచడంలో నూతన సభ్యులందరూ విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు..

.......NSD

ఈ రోజు భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ, భారతీయ తపాలా ఉద్యోగ సంఘానికి చెందిన 12 మంది సభ్యుల ప్రతినిధి బృందం, సిబ్బంది - ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌ను కలిసింది. ఈ సంఘం, ఉద్యోగుల సమస్యలపై చర్చించింది. బిహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఉద్యోగులు, ఈ సమావేశంలో పాల్గొన్నారు. గతంలో పరిష్కరించని ఎన్నో సమస్యలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నందుకు, ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది.

.......NSD

**PAK-MONSOON DEATHS:** పాకిస్థాన్‌లో వర్షాలు, రుతుపవనాల ప్రభావం వల్ల జరిగిన ప్రమాదాలలో, 11 మంది ప్రాణాలు కోల్పోవడంతో, మొత్తం మృతుల సంఖ్య 97 కు

చేరింది. ఈ ప్రమాదాలలో మరో 25 మంది గాయపడ్డారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ  ఇచ్చిన వివరాల ప్రకారం,  తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌లో 7 మరణాలు, 20 గాయాలు నమోదు కాగా, సింధ్ ప్రాంతంలో ఇద్దరు, ఖైబర్ పఖ్తుంఖ్వ, గిల్  గిట్ బాల్టిస్తాన్ ప్రాంతాల్లో ఒక్కొక్కరు ప్రాణాలు కోల్పోయారు. గత నెల 26న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా, వర్షాలకు సంబంధించిన ఘటనల్లో, మొత్తం 297 మంది గాయపడినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

.......NSD

**CWG-WEIGHTLIFTING**: ప్రస్తుతం జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో, గ్లాస్గోలో ఈరోజు జరిగిన పురుషుల 60 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో భారతదేశానికి చెందిన రిషికాంత్ సింగ్ చనంబమ్ వెండి పతకాన్ని సాధించారు. రిషికాంత్ స్నాచ్ విభాగంలో 121 కేజీలు ఎత్తి కొత్త కామన్వెల్త్ గేమ్స్ రికార్డును నెలకొల్పగా, మలేషియాకు చెందిన మహమ్మద్ అనిక్ కాస్దాన్ కూడా ఆ రికార్డును సమం చేశారు.  ఈ సంవత్సర కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు ఇది రెండో పతకం కాగా, సాధారణ విభాగంలో సాధించిన మొదటి పతకం.

.......NSD

**REV CRICKET-TARGET**: పురుషుల క్రికెట్‌లో, హరారేలో ఆతిథ్య జింబాబ్వేతో జరుగుతున్న మూడో చివరి టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లో భారత్ 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. చివరి వార్తలు అందేసరికి, ఈ లక్ష్య చేధనలో జింబాబ్వే _____ ఓవర్లలో _____ వికెట్ల నష్టానికి _____ పరుగులు చేసింది.

.......NSD

**REV. PM-VB VILLAGE:** Prime Minister Narendra Modi has said, collective participation has always been a source of strength in India's cultural ethos. Mr Modi made the remarks while interacting with participants of the Viksit Vibrant Village Programme 2026 through video conferencing today. More than 400 young participants from all States and Union Territories shared their experiences

with the Prime Minister. During the interaction, Mr Modi highlighted that communities in the country have long worked together while singing songs, stressing that this practice strengthened unity and made collective efforts more joyful and stress-free. He emphasised that the Government is making concerted efforts to prioritise and empower those who were previously left out of the development process. **[S/B- NARENDRA MODI]** Highlighting the role of solo travel, the Prime Minister said many participants began their journeys as individuals but returned as one family through the MY Bharat initiative. He described this transformation as one of the programme's key achievements, turning personal experiences into a shared sense of belonging and national unity. Referring to young women who undertook the journey independently, Mr Modi said their participation reflects the confidence and courage of India's daughters. He added that the Government remains committed to ensuring that every young person, especially every daughter of the country, moves ahead with confidence, self-belief and determination. **[S/B- NARENDRA MODI]**

**BHUPENDER-PRARAMBH**:

Union Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav today addressed 'Prarambh, the orientation programme for newly-inducted Rajya Sabha members from NDA in Parliament House. During the programme, the Minister shared his insights on 'Department related Parliamentary Standing Committees'. He wished all new members success in strengthening Parliamentary democracy and legislative processes by way of meaningful discussions and deliberations.

**REV JOSHI-EDU MIN MEETING:**

Union Minister Pralhad Joshi today assumed charge as the Education Minister. Mr Joshi was appointed to the post yesterday following the resignation of Dharmendra Pradhan. Mr Joshi also continues to hold the portfolios of Consumer Affairs, Food and Public Distribution, and New and Renewable Energy. Soon after taking charge, he chaired a review meeting of the Education Ministry to assess the implementation of various schemes and key initiatives. Minister of State for Education Jayant Chaudhary and several senior ministry officials attended the meeting. **Later, speaking to the media, Union Minister Pralhad Joshi expressed gratitude to Prime Minister Narendra Modi for entrusting him with this responsibility. Mr Joshi said he is currently holding review meetings to gain a comprehensive understanding of the Ministry's**

**functioning, policies and ongoing initiatives. He added that it is a large and important department, and his immediate priority is to understand Education Ministry's operations thoroughly before taking forward its programmes and implementing new initiatives**.
**Byte- Pralhad Joshi**

**JITENDRA- POSTL EMPLOYEES:**

A 12-member delegation of the Bharatiya Postal Employees Federation, affiliated with the Bharatiya Mazdoor Sangh today called on the Minister of State for Personnel, Public Grievances and Pensions Dr Jitendra Singh to discuss their service matters. In a social media post, Dr Singh informed that the delegation comprised representatives of postal employees from Bihar, Maharashtra, Madhya Pradesh and several other States. He said that the members of the delegation appreciated the government's sustained emphasis on administrative reforms and acknowledged that several long-pending service-related cases and employee grievances, which had remained unresolved for decades, have received focused attention in recent years. The Minister assured the delegation that the Department of Personnel and Training is committed to engaging with employee organisations through regular dialogue and constructive consultations.

**PAK-MONSOON DEATHS**

In Pakistan, the death toll from monsoon-related incidents has risen to 97 after 11 more people were killed and 25 others injured. According to the National Disaster Management Authority, eastern Punjab province was the worst affected during the latest this period, accounting for seven deaths and 20 injuries. Southern Sindh reported two deaths and two injuries, while one death each was reported from Khyber Pakhtunkhwa and Pakistan-occupied Gilgit-Baltistan region. The Authority said, since the onset of the monsoon season on 26th of last month, a total of 297 people have been injured in rain-related incidents across the country. <><><>

**CWG-WEIGHTLIFTING**:

At the ongoing Commonwealth Games, India's Rishikanta Singh Chanambam won the silver medal in the Men's 60kg weightlifting event in

Glasgow today. Rishikanta lifted 121kg in the snatch, setting a new Commonwealth Games record before Malaysia's Mohamad Aniq Kasdan equalled the mark. The silver medal is India's second medal at this year's Commonwealth Games and first in an able-bodied event.

**REV CRICKET-TARGET**: In Men's Cricket, India have set a target of 193

runs against Hosts Zimbabwe in the third and final T20 International in Harare. In reply, Zimbabwe were _______for ____ in ____ overs, when reports last came in.